క్లుప్తంగా

మహిళ మృతి

రాజమహేంద్రవరం రూరల్: కంబాలపేటకు చెందిన సిద్దాబత్తుల జులియానా (63) మంగళవారం రాత్రి బాత్‌రూమ్‌కు వెళ్లి కాలుజారి పడింది. అయితే ఆమెకు ఎటువంటి గాయాలు కనపడకపోవడంతో రాత్రి మామూలుగానే నిద్రించింది. బుధవారం ఉదయం చూసేసరికి నిద్రలేకపోవడంతో జులియానాను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ఆమె మరిది అంజియా పిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ లోవకుమార్ అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

కడియం: రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తహసీల్దార్ ఎం.సుజాత అన్నారు. ఈ మేరకు బుధవారం అవగాహనా సమావేశం నిర్వహించారు. కడియం మండలం ప్రత్యేక అధికారి, తహసీల్దార్ మాట్లాడుతూ ఏడు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయ్యాయన్నారు. గోనె సంచులు, సిబ్బంది, యంత్రపరికరాలుకూడా ముందుగానే ఏర్పాటు చేశారన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ యాలి గోపాలరావు, వ్యవసాయ అధికారి ద్వారకాదేవి పాల్గొన్నారు.

రాజాయోనాకు కళారత్న పురస్కారం



పురస్కారం అందుకుంటున్న రాజాయోనా

రాజమహేంద్రవరం రూరల్: జాతీయ తెలుగు సంఘాలన్నీ కలిసి ఢిల్లీ తెలుగు కళాదర్బార్ పేరుతో న్యూఢిల్లీలోని ఆంధ్రా భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలలో తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు కృషి చేసిన 15 మంది ప్రతిభావంతులకు జాతీయ పురస్కారాలు అందించాయి. ఇందులో భాగంగా ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ద్వారా దేశ, విదేశాల్లో ఎన్నో కార్యక్రమాలు చేసి, ఎందరో సాహితీ వేత్తలను, కళాకారులను ప్రోత్సహిస్తున్న అద్దంకి రాజాయోనాకు పురస్కారం లభించింది.

నేటి నుంచి దీక్షలు

ప్రకాశం నగర్: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నుంచి స్థానిక యూటీఎఫ్ భవన్‌లో దీక్షలు ప్రారంభిస్తున్నట్టు ఆ సంఘం అధ్యక్షుడు పి.జయశంకర్ తెలిపారు. బుధవారం నుంచి విజయవాడలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు దీక్షలో పాల్గొనగా, తదుపరి కార్యాచరణలో భాగంగా జిల్లాస్థాయిలో దీక్షలు చేపడుతున్నామన్నారు.

ఆక్రమణ యత్నాలను అడ్డుకుంటాం

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్రంలో జరుగుతున్న దందాలను పక్కదారి పట్టించేందుకే చంద్రబాబు నాయుడు అరెస్ట్ జరిగిందని మాజీ ఎంపీ హర్షకుమార్ విమర్శించారు. ఆయన బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కోనసీమ జిల్లాలో ఏవీఆర్ కంపెనీ కోసం వందలాది ఎకరాలు ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని దళితులతో కలసి అడ్డుకుంటామన్నారు.

మద్యం విక్రేత అరెస్టు

రాజమహేంద్రవరం రూరల్: కొంతమూరు భవానీపురంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రేలంగి శ్రీనును బుధవారం అరెస్టు చేశామని ఎస్‌ఈబీ నార్త్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీవీ రమణ తెలిపారు. అతడి నుంచి 180 ఎంఎల్ ఆరు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం

- ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- నెల ముందుగానే కేంద్రాల ప్రారంభం
- గన్నీ బ్యాగులు, యంత్రాలు, సిబ్బంది కేటాయింపు

కడియం: ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సర్వసన్నద్ధమైంది. మధ్యవర్తులకు ధాన్యం అమ్ముకోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తించిన ప్రభుత్వం, మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు సిద్ధమైంది. దీంతో ప్రభుత్వం ఇస్తున్న ధర కంటే ధాన్యం రేటును తగ్గించి రైతులను దోచుకునేందుకు దళారులకు అవకాశం లేకుండా పోయింది. అయితే ప్రభుత్వం రైతుల మేలు కోసం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి తొలుత సాంకేతికంగా పలు ఇబ్బందులు వచ్చాయి. వాటన్నింటినీ సమీక్షించుకుని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం అమ్ముకునే విధంగా అమ్మకాల సీజన్ ప్రారంభానికి నెలరోజుల ముందే సర్వం సిద్ధం చేసింది.

నెలరోజులు ముందుగానే..

సాధారణంగా నవంబర్ 10 నుంచి ధాన్యం అమ్మకాలు ప్రారంభమవుతాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని రాజమహేంద్రవరం రూరల్ నియోజకర్గం పరిధిలో మొత్తం పది కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ 10వ తేదీనే ప్రారంభించారు. ప్రతి కేంద్రంలోనూ తేమ శాతం, క్వాలిటీ పరిశీలన యంత్రాలను పెట్టారు. టెక్నికల్ అసిస్టెంట్, డీఈవో, హెల్పర్లను కూడా ముందుగానే నియమించారు.



రైతుభరోసా కేంద్రం వద్దకు చేరుకున్న గన్నీ బ్యాగులు

గతంలో వీరిని వివిధ శాఖల సమన్వయంతో కేటాయించేవారు. దీంతో సిబ్బంది తలోదారిన వ్యవహరించి రైతులను ఇబ్బందుల పాల్జేసేవారు. ఇటువంటి లోపాలను గుర్తించిన ఉన్నతాధికారులు ఈ ఏడాది అటువంటి సమస్యల్లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ధాన్యం రాక కోసం సిబ్బందే ఇప్పుడు ఆయా కేంద్రాల వద్ద ఎదురు చూసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

గన్నీ బ్యాగులు సిద్ధం

నియోజకవర్గంలోని రూరల్ మండలంలో మూడు, కడియం మండలంలో ఏడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో అవసరమైన గన్నీ బ్యాగులను కూడా రైతు భరోసా కేంద్రాల వద్దకు ఇప్పటికే చేరవేశారు. రూరల్ మండలంలోని హుకుంపేట, రాజవోలు, తొర్రేడు కేంద్రాల వద్దకు ఇప్పటికే 72,647 గన్నీబ్యాగులు చేరుకున్నాయి. కడియం మండలం పరిధిలోని వేమగిరి, కడియం, కడియపుసావరం, జేగురుపాడు, మాధవరాయుడు పాలెం, మురమండ, దుళ్ల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల వద్దకు 90 వేల వరకు గోనె సంచులను పంపించారు. రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.



కొనుగోలు కేంద్రాల వద్ద యంత్రాలను సిద్ధం చేస్తున్న సిబ్బంది

> **కొనుగోలుకు సిద్ధం**
>
> కడియం మండలం పరిధిలో వరిసాగు చేసే ఏడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్కడికి అవసరమైన యంత్ర పరికరాలు, గోనె సంచులు, తేమ, క్వాలిటీ యంత్రాలు, సిబ్బందిని కూడా కేటాయించారు. ధాన్యం రావడానికి నెల రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.
>
> – కె.ద్వారకాదేవి, మండల వ్యవసాయాధికారి, కడియం

దోపిడీ రహిత సమాజానికి కృషి



మాట్లాడుతున్న సత్యనారాయణమూర్తి

ప్రకాశం నగర్: పార్టీ కార్యకర్తలు రాజకీయ, సైద్ధాంతిక అవగాహనతో ఉండాలని, దోపిడీ రహిత సమాజం కోసం పాటుపడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం స్థానిక సీపీఐ కార్యాలయంలో కమ్యూనిస్టు పార్టీ పని విధానం అనే అంశంపై కామ్రేడ్ చిట్టూరి ప్రభాకర్ చౌదరి ఫౌండేషన్ అధ్యక్షుడు తాటిపాక మధు అధ్యక్షతన వర్క్ షాప్ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జేవీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. తాటిపాక మధు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకు రెండుసార్లు పలు అంశాలపై వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి కోండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి.కొండలరావు, జట్టు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమానికి కృషి



ఆటో స్టాండ్‌ను ప్రారంభించిన ఎంపీ భరత్‌రామ్

- ఎంపీ భరత్ రామ్
- నగరంలో ఆటో స్టాండ్ల ప్రారంభం

రాజమహేంద్రవరం సిటీ: ఆటో కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. నగరంలోని కంబాల చెరువు హైటెక్ బస్టాండ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద వైఎస్సార్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వైఎస్సార్ ఆటో అంబులెన్స్ వర్కర్స్ యూనియన్, స్వర్గీయ నక్కా నర్సిబాబు ఆటో స్టాండ్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆటో యూనియన్ కార్మిక సోదరులందరూ సంఘటితంగా ఉంటే సంక్షేమం, హక్కుల కోసం కలసికట్టుగా పోరాడి సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్లకు, వారి కుటుంబాలకు భరోసాగా ఈఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే హెల్త్ స్కీములు, జీవిత బీమా తదితర వాటిపై ఆటో కార్మిక సోదరులకు అవగాహన ఉండాలన్నారు. దీనివల్ల నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా పొందవచ్చునన్నారు. ఆటో కార్మికులు సమాజంలో మంచి పేరు, నమ్మకం కలిగేలా వ్యవహరించాలన్నారు. ఏ సమస్య వచ్చినా 24 గంటలూ మీకు అందుబాటులో ఉంటానని నేరుగా తనను సంప్రదించవచ్చునన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల కోసం వాహన మిత్ర పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగనన్నను మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత, అవసరం ఉందని మీ అందరి మద్దతు, ఆశీస్సులు జగనన్నకు సంపూర్ణంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఎన్వీ శ్రీనివాస్, నక్కా శ్రీనగేష్ పాల్గొన్నారు.

దసరా ఉత్సవం.. అంగరంగ వైభవం



లలితానగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో ఎంపీ భరత్ రామ్



కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు



వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు అమ్మవారి ఫొటో అందజేస్తున్న నిర్వాహకులు, చిత్రంలో షర్మిలారెడ్డి

సీటీఆర్ఐ: దసరా శరన్నవరాత్ర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నారు. రోజుకొక అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. దేవీచౌక్‌లోని అమ్మవారిని బుధవారం బాలాత్రిపుర సుందరీదేవిగా అలంకరించారు. ఉమామార్కండేయేశ్వరస్వామి దేవాలయంలో పార్వతీమాత లలితాదేవీగా దర్శనమిచ్చారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని కరక్కాయలతో అలంకరించారు. సరస్వతీ ఘాట్, శంకర మఠం, శారద పీఠం, అక్షర కోటి గాయత్రీ చక్రపీఠం, ఉమా కోటిలింగాల దేవాలయం, ఉమా రామలింగేశ్వర ఆలయం, సారంగధరేశ్వరస్వామి ఆలయంలో అమ్మవార్లు వివిధ రూపాలలో దర్శనమిచ్చారు. అలాగే టీడీఆర్ ఆర్ట్స్ థియేటర్ వారిచే దేవీచౌక్‌లో బుధవారం రాత్రి ప్రదర్శించిన స్వామీ అయ్యప్ప నాటకం ప్రేక్షకులను అలరించింది.

ఎంపీ భరత్ రామ్ పూజలు

శరన్నవరాత్ర మహోత్సవాల సందర్భంగా లలితా నగర్‌లోని కనకదుర్గ ఆలయంలో బుధవారం లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ భరత్ రామ్ హాజరై అమ్మవారికి పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఎన్వీ శ్రీనివాస్, 42 వార్డు ఇన్‌చార్జి నామన వాసు, సూరిబాబు పాల్గొన్నారు.



ఉమామార్కండయేశ్వరస్వామి ఆలయంలో లలితాదేవిగా..



దేవీచౌక్‌లో బాలాత్రిపుర సుందరి అలంకరణలో..



కరక్కాయల అలంకరణలో వాసవీ మాత

కనకదుర్గాసాయి మందిరంలో..

స్థానిక కోరుకొండ రోడ్డులోని కనకదుర్గాసాయి మందిరంలో దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం కలశాలు, గరగ నృత్యాలు, వేషధారణలతో మహిళలు భారీ ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారిని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో మాజీ రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, పోలు విజయలక్ష్మి, సంకిస భవానీ ప్రియ, వెంకటేశ్వరరావు, పార్వతి, జవ్వాది మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

- 30 డివిజన్‌లో సమస్యలను పరిష్కరిస్తా
- సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి, సమస్యలకు సత్వర పరిష్కారం అందిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 30వ డివిజన్‌లో బుధవారం వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ చైర్మన్ కాటం రజనీ కాంత్, డివిజన్ ఇన్‌చార్జి కాటం ప్రియాంక ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేదర వీధి, చర్చిపేట ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ సమస్యలు త్వరలోనే తీరనున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజమహేంద్రవరం నగరంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేస్తామన్నారు. మళ్లీ సీఎంగా జగనన్ననే చూస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుకుల, గాండ్ల కార్పొరేషన్ చైర్ పర్సన్ భవానీ ప్రియ, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, తగరం సురేష్, కురుమెల్లి స్వరూప్, తాళాబత్తుల నాగేశ్వరరావు, ఆముదాల నాని, రేగుల్ల నాని, ఆముదాల పెదబాబు పాల్గొన్నారు.



గడప గడపకూ కార్యక్రమం నిర్వహిస్తున్న కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

అభివృద్ధి ఘనత సీఎం జగన్‌దే

రాజమహేంద్రవరం సిటీ: నగరాన్ని ఈ నాలుగున్నరేళ్లలో గణనీయంగా అభివృద్ధి చేశామని, ఆ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. స్థానిక కంబాల చెరువు పార్కులో బుధవారం రాత్రి ఎంపీ భరత్‌రామ్‌కు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. రూ.13 కోట్లతో ఆధునిక హంగులతో అత్యద్భుతంగా పార్కును సుందరీకరణ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ సీఎం జగన్‌కు రాజమహేంద్రవరమంటే ప్రత్యేక అభిమానమన్నారు. అభివృద్ధి పనులకు నిధులు అడగిన తక్షణమే మంజూరు చేశారన్నారు. అలాగే కమిషనర్ దినేష్ కుమార్ కూడా అత్యంత ఉత్సాహంగా ఈ అభివృద్ధి వెనుక పనిచేశారన్నారు. ఈ పార్కులో లేజర్ షోష్, ఫౌంటైన్ల విన్యాసాలు, స్కైసైక్లింగ్..ఇలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో ఎన్నెన్నో ఏర్పాటు చేశామన్నారు. ఒక్క రోజునే 2,500 ఎంట్రన్స్ టిక్కెట్లు విక్రయించినట్టు తెలిసిందని, ప్రజలకు ఎంతో నచ్చిందనడానికి ఇదే ఉదాహరణ అన్నారు. టీడీపీ హయాంలో 2015 పుష్కరాలకు రూ.2 వేల కోట్లు మంజూరు చేసినట్టు సాక్షాత్తూ అప్పటి సీఎం చంద్రబాబు ప్రకటించారని మరి ఆ నిధులతో నగరంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పవలసిన అవసరం టీడీపీ నేతలపై ఉందన్నారు. తాము కేవలం రూ.333 కోట్లతో నగరాన్ని ఇంత శోభాయమానంగా తీర్చిదిద్దామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ దినేష్ కుమార్, వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, పార్టీ నాయకులు మార్తి లక్ష్మి, పోలు విజయలక్ష్మి, మజ్జి అప్పారావు, పీతా రామకృష్ణ, నక్కా నగేష్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి తినిపిస్తున్న ఎంపీ భరత్ రామ్ ,చిత్రంలో కమిషనర్ దినేష్ కుమార్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్

సినిమాలు



శ్యామల	లియో
సూర్యమినీ	లియో
సూర్యప్యాలెస్	భగవంత్ కేసరి
స్వామి	భగవంత్ కేసరి
శివజ్యోతి	లియో
అనుశ్రీ	భగవంత్ కేసరి
రాజా	భగవంత్ కేసరి
అశోక	భగవంత్ కేసరి
ఊర్వశి	భగవంత్ కేసరి
రంభ	భగవంత్ కేసరి
మేనక	లియో
అప్సర	లియో
నామవరం	
వీఐస్ మహల్	లియో
ధవళేశ్వరం	
మురళీకృష్ణ	భగవంత్ కేసరి, లియో
కడియం	
వెంకటసూర్య	భగవంత్ కేసరి

జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

- శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి
- వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్: ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఏపీజీఅండ్‌బీసీ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. శాటిలైట్ సిటీ సచివాలయం–3 పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. స్పెషలిస్టు వైద్యులు, ధవళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి కె.సుధాకర్ ఆధ్వర్యంలో వైద్యులు లిడియా మేరీ, ఈ.నాగదేవి వైద్యసేవలందించారు. శిబిరంలో 621మంది వైద్య సేవలు పొందగా 19 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రిలకు రిఫర్ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత, రాష్ట్ర శెట్టిబలిజ, గౌడ, ఈడిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను, తహసీల్దార్ పైడి చిన్నారావు, పంచాయతీ కార్యదర్శి తాడి కృష్ణ, సచివాలయ కన్వీనర్లు బత్తిన అప్పారావు, రుంకాని రమణమ్మ, పుచ్చా గోవిందురెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు బొమ్ము శ్రీను, కడవకొల్లు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కాకరపల్లి అప్పారావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు సఫారి నాయుడు పాల్గొన్నారు.

633 మందికి వైద్య పరీక్షలు

కడియం: కడియపులంక సచివాలయం– 1 పరిధిలోని ఉన్నత పాఠశాల వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 633 మందికి వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ ఎన్.జెస్సీ సుప్రియ ఆధ్వర్యంలో జనరల్, ఆప్తమాలజీ, రేడియోథెరపీ, ఈఎన్‌టీ వైద్య నిపుణులు వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపారు. 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 19 మందికి కళ్లజోళ్లు అందజేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత శిబిరాన్ని సందర్శించారు. పార్టీ నాయకులు ఊటుకూరి శైలజ తదితరులు పాల్గొన్నారు.



శాటిలైట్‌సిటీలో మందులు పంపిణీ చేస్తున్న చందన నాగేశ్వర్

కంబాలపేట యూపీహెచ్‌సీలో..

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): కంబాలపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన శిబిరంలో 354 మందికి వైద్యసేవలు అందించారు. 10 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. స్పెషలిస్టు వైద్యులు బిందు శ్రీదేవి, మానీష్, మెడికల్ ఆఫీసర్లు దేవీ ప్రియాంక, లలిత వైద్యసేవలు అందించారు. అలాగే మెరక వీధి, ఆనంద నగర్ యూపీహెచ్‌సీల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు.

453 మందికి వైద్యసేవలు

ఇన్నీసుపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో జరిగిన వైద్య శిబిరంలో 453 మందికి వైద్య సేవలు అందించారు. 27 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. స్పెషలిస్టులు రామ్మోహన్, సుధ, మెడికల్ ఆఫీసర్లు కె.మాణిక్యాంబ (మేఘన), సంధ్య వైద్యసేవలు అందించారు. మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, సచివాలయ కన్వీనర్లు వైద్య శిబిరాన్ని సందర్శించారు.



ఇన్నీసుపేటలో మందులు పంపిణీ చేస్తున్న వాకచర్ల కృష్ణ తదితరులు

శంభూనగర్‌లో..

స్థానిక శంభూనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లోని శిబిరంలో 404 మందికి వైద్యసేవలు అందించగా, ఐదుగురిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రిలకు రిఫర్ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర, సచివాలయ కన్వీనర్లతో కలిసి శిబిరాన్ని సందర్శించారు. స్పెషలిస్టు వైద్యులు హర్షిత, శశాంక్ సాయి, మెడికల్ ఆఫీసర్లు మనోజ్, అశోక్ వైద్య పరీక్షలు నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పినీడి ప్రసాద్(రాజమౌళి), సచివాలయ కన్వీనర్లు దుంపా చంద్రారెడ్డి, షేక్ ఇమామ్, పడమటి కామరాజు, బాబ్జి రెడ్డి, రొంపిచర్ల రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ నరసింహారావు జయంతి



వైఎస్ నరసింహారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న మాజీ ఎమ్మెల్యే సూర్యప్రకాశరావు

ప్రకాశం నగర్: ఆంధ్ర కేసరి యువజన సమితి వ్యవస్థాపకుడు, స్వాతంత్ర సమరయోధుడు వైఎస్ నరసింహారావు జయంతిని బుధవారం స్థానిక ఏకేసీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకుడు రౌతు సూర్యప్రకాశరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్ర కేసరి యువజన సమితి అధ్యక్షుడు జమ్మి రామారావు, పూర్ణానందరావు, జెట్టి ప్రసాదరావు, దుర్వాసుల సత్యనారాయణ తదితరులు నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సాహితీవేత్త అర్విరాల నారాయణరావుకు స్థానిక ఏకేసీ కళాశాలలో వైఎస్ఎన్ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షేక్ అసదుల్లా అహ్మద్, కళాశాల కార్యదర్శి సీతారామ ఆంజనేయులు, ఆంధ్ర కేసరి యువజన సమితి అధ్యక్షుడు బలరామ నాయుడు, ఉపాధ్యక్షుడు తుముడి విజయకుమార్ పాల్గొన్నారు.